Regd. No. H/NL 23

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 11-11-1977

ఫోన్ : 1826

మన్నికైన టెక్స్‌టైల్ మిల్లుల నుండి వచ్చు నానా సూట్స్, ఫ్రాక్స్, స్ట్రైక్ లాన్ పెట్టు సరసమైన ధరలలో లభించును.

యూసఫ్ బ్రదర్స్

19, వెంకటరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్డు – నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 44

శుభవార్త!

టెలివిజన్ ధరలలో

ఊహించని గొప్ప తగ్గింపు రేట్లు

OLD RATE Rs. 4,300

NEW RATE Rs. 3,600

(టెలివిజన్ మరియు వాటికి కావలసిన పరికరములతో సహా)

ఎ. బి. టెలివిజన్

ఎ-9, అరవిందోనగర్, ఫోన్ 55

జిల్లాకోర్టు ఎదుట – నెల్లూరు.

# రహంతుల్లాఖాన్ వైదొలగవలసివస్తుందా?

(మా ప్రత్యేక రాజకీయ విలేఖరి)

కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఇందిరాగాంధి పర్యటన పెద్ద సంచలనం కలిగించి ప్రతిపక్షాలు ఆమె రాజకీయ రంగంలో ప్రవేశించడమంటే ఎంత భయాందోళనంతో ఉన్నాయో ఈదెబ్బతో తెలిసింది.

తమిళనాడులో పోలీసు కాల్పుల వరకు దారితీసిన సంఘటనల వెనుక డి.ఎం.కె. మాత్రమే ఉంది. అటు ఇందిరా గాంధి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెసును, ఇటు ప్రభుత్వంలో వున్న అన్నా డి.ఎం.కె.ను ముఖ్యమంత్రి ఎం.జి. ఆర్.తో సహా ఒక్కసారిగా దెబ్బకొట్టి, అప్రతిష్టపాలు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు ఆ పార్టీ నాయకత్వాన జరిగినవే. జనతాపార్టీకూడా నామమాత్రంగా చేతులు కలిపింది. తమిళ నాడులో జనతాపార్టీ ప్రాబల్యం ఎవరికి తెలియదు?

డి. ఎమ్. కె. ఊహించనిది ఒక్కటే– ముఖ్యమంత్రి ముందుగానే ఇందిరాగాంధిని కలిసి డి. ఎమ్. కె. ప్రయత్నాలు వెల్లడి చేస్తారనేది ఊహించలేదు. బాధ్యతగల పోలీసు ప్రవర్తించాల్సిన విధంగా ప్రభుత్వ ఆంక్షలను ఉల్లంఘించకుండా ఇందిరాగాంధి పర్యటనను సాగించడం గ్రహించవల్సిన విషయం. ఇమసీడిత ప్రాంతాలను పర్యటన నుండి వదిలివేయ మని ముఖ్యమంత్రి ఎమ్. జి. ఆర్. చేసిన సూచనను ఆమె అంగీకరించింది. పట్టణంలో గల ఉద్రిక్త పరిస్థితిదృష్ట్యా తన కార్య క్రమాలను రద్దుచేసుకోవాలని కంచిపురం కలెక్టరు సలహా ఇస్తే ఆమె అంగీకరిం చింది. ఎందుకంటే ఉద్రిక్త పరిస్థితులకు భయపడికాదు; ప్రభుత్వ యంత్రాంగం తన అదుపులో లేదుకదా!

తమిళనాడు సంఘటనలుచూచి ప్రజల వ్యతిరేకతగా ఆమె భావించి కర్నాటక పర్యటన రద్దుచేసుకోగలదని భావించిన వారి అంచనా తప్పుఅయింది. ఆ సలు కర్నాటక కాంగ్రెసువారే యీవిషయంలో ముఖ్యమంత్రివర్గం, పాటిల్‌వర్గంగా చీలి పోయారు. రాష్ట్రకాంగ్రెసువర్గంపర్యటనను ఆమోదించలేదు. ముఖ్యమంత్రివర్గం మాత్రమే బాధ్యత తలపైవేసుకొంది. చీలి కలువర్గకాంగ్రెసు ఏమాత్రం సాధించగలి గిందో కర్నాటకవ్యవహారం తెలుపుతుంది. జనతాపార్టీ ఒక్కటే ప్రదర్శనలు సాగిం చింది. మార్క్సిస్టుపార్టీ "మమ" (నేను కూడా ఉన్నాను) అనుకున్నది. పాలక పక్షం కాంగ్రెసు కావడంచేత పూర్తి బందోబస్తుక్రింద ఇందిరాగాంధీ కార్య క్రమాలు జయప్రదంగా సాగాయి. ప్రజలు మనపక్షంవున్నా ప్రభుత్వం మనచేతుల్లో లేకపోతే యీపర్యటన ఏమయేది? కాం గ్రెస్ కార్యకర్తలు ఏకమయితేనే ప్రభుత్వం మనచేతుల్లోవుండేది అని అర్థంగ్రహించి నట్లు సూచనలు కనపడలేదు.

ఈ హింసా వాతావరణంలో ఆంధ్ర ప్రదేశ్ పర్యటనసాగితే ఈ ప్రతిపక్షాలకు ఎక్కడలేని పౌరుషం వస్తుందనే భావం ఎవరిలోనైనా కలుగుతుంది కదా! ముఖ్యమంత్రి వెంగళరావు రాష్ట్ర యీగక్షేమాల దృష్ట్యా యీ విధంగానే ఆలోచించారు. కాస్త వ్యవధి ఇస్తే ఈ సంఘటనలు కలిగించిన విపరీత ధోరణులు చల్లబడతాయని ఇందిరాగాంధి పర్యటనను రద్దుచేసినా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రకాంగ్రెసు, ప్రభుత్వంమధ్య పొర పొచ్చాలు లేకపోవడంచేత యీ నిర్ణ యానికి బహిరంగమయిన వ్యతిరేకత రాలేదు. కొందరు బ్రహ్మానందరెడ్డి, వెంగ రావు సహాయ్యయే ఈ నిర్ణయానికికారణం అని గుసగుసలాడుతున్నారు.

ఈలోగా బ్రహ్మానందరెడ్డి హైదరా బాదు వచ్చారు. రాష్ట్రంలో ఐదురోజు లుంటారు. ఆయనశ్రీశైలంవెళ్ళి మల్లికార్జున స్వామితో రాజకీయ మంతనాలు జరిపి వస్తారు; వెంకటేశ్వరస్వామి సలహాకూడ తీసుకుంటారో లేదో తెలీదు. ఎందుకంటే తిక్కనకువలె ఆయనకు హరిహరులిద్దరూ ఆరాధ్యులే!

# పి. సి. సి. ప్రహసనం

రాజధానిలో కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పినదానినిబట్టి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాలను పరిశీలిస్తే సంస్థాపరమైన ప్రజాస్వామికం ఇక్కడకూడా అమలు చేసేస్తేవున్నారు. అంటే రహంతుల్లా రాజీనామా చేయాల్సివస్తుందా అనే అను మానం కలుగుతుంది. మళ్ళీ సర్వసభ్య సమావేశంలో ఎన్నిక చేయిస్తారా? కాంగ్రెసు కమిటీ సభ్యులపేర్లు ఇంత వరకు ప్రకటించలేకపోవడానికి అదే కారణంగా తోస్తుంది. రాష్ట్రకమిటీ నిర్మా ణంలో కాంగ్రెసు జనతాపార్టీని తీసిపోదని పించింది.

అసమ్మతివర్గంమంత్రులు (వీరు వ్యతి రేకను స్వామ్యవాద మంత్రులు అని అన వచ్చా) మాట్లాడడంలేదు. వచ్చే ఎన్ని కలలో తమ అభ్యర్థుల కోటా తగ్గకుండా చూచుకొని ఎన్నికల తర్వాత ముఖ్య మంత్రిత్వం ఎలాగు పట్టుకోవాలా అనేదే వారి ఆశయం. అయినా కాంగ్రెసు అధి ష్ఠానవర్గం ఒకటి వుంటుందికదా? అయినా ప్రస్తుత గమ్యస్థానంఅది. అందుకే కాంగ్రెసు వ్యవహారాలలో ప్రజాస్వామ్య పద్ధతి పోయిందని చెప్పదెక్కినది. అవి జరిగిననాడు వారూ కాంగ్రెసువారుగానే వుంటారు; ఉండడానికి అభ్యంతరంలేదు.

కర్షుడికథలోవలె అందరూ వేర్వేరు కారణాలవల్ల ఒక్కటై రహంతుల్లాకుస్వస్తి చెప్పే సూచనలు కనపడుతున్నాయి. ఈ వారాంతంలోగా తేలిపోతుంది. బ్రహ్మానంద రెడ్డివద్దాక రహంతుల్లాలోకూడా సంప్ర తిపులు జరిపారంటే రావున్నయు వల్లగా చెప్పివుంటారు. ఏమయినా నిర్ణయాలు సమయానుకూలంగా మారవచ్చుకదా?

ఎందుకంటే అసమ్మతి మంత్రులలో అర్ధసముగ్గం తప్పక జనతాపార్టీలో చేరుతారని అంటున్నారు. వారికి పదవులు, అధికారం మొగంమొత్తిపుంటాయి. కాక పోతే జనతాపార్టీలోచేరిన కాంగ్రెసువారు ఢిల్లీలోజరిపిన రాయబారంతెలిసి అలాగ ఎందుకు అనుకుంటారు?

మాజీమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ నాయకత్వాన కేంద్ర జనతా నాయకుల వద్దకు రాయబారంవెళ్ళారు. రాష్ట్రజనతా పార్టీ నిర్మాణమయిన పద్ధతి వారు అప్పే పణతెలిపారు. కాంగ్రెసునుండి రాజీనామా చేసివచ్చినవారికి పదవులు, కేంద్రప్రభు త్వంలో ప్రాతినిధ్యం కావాలన్నారు. వారెన్నికోరికలు వెలిబుచ్చినా ఏంప్రయో జనం? విప్పగా దీనికి కోరుకునేవాక్కు వస్తుందా? జనతాపార్టీలో చేరాలనుకునే కాంగ్రెసువారు యీ విషయం గుర్తుంచు కోవాలి.

ఆ విషయం తెలిసే డాక్టరు చెన్నారెడ్డి కాంగ్రెసు రాజకీయాలలోవుండి ఇందిరా గాంధివర్గానికి నాయకత్వం వహించాలనే ఆలోచనతో ఉన్నాడట. అంటే కురు క్షేత్రానికి నాంది అనుకోవచ్చు. బ్రహ్మా నందరెడ్డి బ్రహ్మాస్త్రం వేయగలరా? ఏదైనా రాష్ట్రకాంగ్రెసు బ్రహ్మానందరెడ్డి అనుచ రుల చేతుల్లోవున్నంతకాలం ప్రమాదం లేదు. లేకపోతే ప్రళయంఅన్నమాటే. ★

FROM 15-11-77 20% OFF

Bombay Dyeing

Selected Varieties

Phone : 1039

10% Discount

Gwalior Suiting & Shirting

FROM : 15-11-77
TO : 15-12-77

TERENESHO

GWALIOR SHOW ROOM

TRUNK ROAD

NELLORE

